ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -328 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం19 అక్టోబర్ 2025

# ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుక

## ప్రభుత్వ ఉద్యోగులకు ఒక నెల డీఏ పెంపు

- నవంబర్ 1 నుంచి పెరిగిన డీఏ అమలు
- ప్రభుత్వంపై నెలకు రూ. 160 కోట్ల అదనపు భారం
- పోలీసులకు ఈఎల్ బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్
- ఆర్టీసీ ఉద్యోగులకు దీపావళిలోగా ప్రమోషన్లు
- 60 రోజుల్లో ఉద్యోగుల ఆరోగ్య వ్యవస్థల మెరుగుదల



**అమరావతి,అక్టోబర్18ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి శుభవార్త అందించారు. ఉద్యోగులకు ఒక నెల కరువు భత్యం (డీఏ) పెంచుతున్నట్లు కీలక ప్రకటన చేశారు. పెంచిన డీఏను నవంబర్ 1వ తేదీ నుంచి వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో సమావేశమైన అనంతరం సీఎం ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర చాలా కీలకమని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. తాజా డీఏ పెంపు నిర్ణయంతో ప్రభుత్వంపై ప్రతి మిగతా 2లో...

## గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..

### స్వదేశీ చిప్‌ను ప్రదర్శించిన అశ్విని వైష్ణవ్



- ఢిల్లీలో ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో మాట్లాడిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- స్వదేశీయంగా తయారైన సెమీకండక్టర్ వేఫర్‌ను సభలో ప్రదర్శన
- భారతదేశ డేటా దేశ సరిహద్దుల లోపలే ఉండాలని స్పష్టీకరణ
- అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేస్తున్న భారత్
- ప్రపంచ చిప్ డిజైనర్లలో 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారని వెల్లడి

**న్యూఢిల్లీ,,అక్టోబర్18ఆంధ్ర ప్రగతి**
భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో మిగతా 2లో...జూ

## ప్రభుత్వంతో చర్చలు సఫలం ..




### ఏపీ విద్యుత్ ఉద్యోగుల సమ్మె విరమణ

- ఉద్యోగ సంఘాల నేతలతో యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలు సుదీర్ఘ చర్చలు
- పలు డిమాండ్లను అంగీకరించిన యాజమాన్యం
- సమ్మె నోటీసులో పేర్కొన్న 29 డిమాండ్లలో మెజారిటీ అంశాలకు అంగీకరించిన యాజమాన్యం

**అమరావతిఅక్టోబర్18ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రతిపాదనను చివరి నిమిషంలో వెనక్కి తీసుకున్నారు. విద్యుత్ యాజమాన్యం, ఉద్యోగ సంఘాల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చలు ఫలప్రదమయ్యాయి. గురువారం అర్థరాత్రి వరకు సాగిన చర్చల్లో పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది. మిగతా 2లో...

## కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



- ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కడప దర్గా పీఠాధిపతి
- అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు ప్రత్యేక ఆహ్వానం
- వచ్చే నెల 5 నుంచి 10వ తేదీ వరకు ఉర్సు వేడుకలు

**అమరావతి,అక్టోబర్18ఆంధ్ర ప్రగతి**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కడప అమీన్ పీర్ దర్గాలో జరగనున్న వార్షిక ఉర్సు మహోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ నేడు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు.
మిగతా 2లో...

## పండుగలా ధాన్యం కొనుగోలు

- రైతులకు ఎలాంటి కష్టం రాకూడదన్న మంత్రి నాదెండ్ల
- ధాన్యం సేకరణపై ప్రభుత్వ పక్కా ప్రణాళిక
- సంచులు, రవాణా, లేబర్ సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు
- దళారులను అరికట్టేందుకు పోలీసులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ
- పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు పాల్పడితే మిల్లర్లపై కఠిన చర్యలు
- రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే పూర్తి స్వేచ్ఛ కల్పన



**అమరావతి,అక్టోబర్18ఆంధ్ర ప్రగతి**
రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో మంత్రి నాదెండ్ల అధ్యక్షతనమిగతా 2లో...

## ఏపీ అభివృద్ధి అజెండాగా.. మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

- మంత్రి నారా లోకేశ్‌కు ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం
- ఈ నెల 19 నుంచి 24 వరకు ఆరు రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటన
- విశాఖ సీఐఐ సదస్సు కోసం పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం
- పలువురు ఆస్ట్రేలియా మంత్రులు, పారిశ్రామికవేత్తలతో కీలక భేటీలు



**అమరావతి,అక్టోబర్18ఆంధ్ర ప్రగతి**
రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఆ దేశ ప్రభుత్వం నుంచి అందిన ప్రత్యేక ఆహ్వానం మేరకు, ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆయన ఆరు రోజుల పాటు అధికారిక పర్యటన చేపట్టనున్నారు.మిగతా 2లో...

## భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్

### ఆఫ్ఘన్‌తో సంబంధాలు తెంచుకుంటున్నట్లు పాక్ ప్రకటన

- భారత్‌కు ఆఫ్ఘనిస్థాన్ తొత్తుగా మారిందన్న పాక్ రక్షణ మంత్రి
- పాక్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశం
- సరిహద్దు ఘర్షణలు, వైమానిక దాడుల నేపథ్యంలో ముదిరిన వివాదం

**న్యూఢిల్లీ,,అక్టోబర్18ఆంధ్ర ప్రగతి**
పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఆఫ్ఘనిస్థాన్‌తో ఇకపై ఎలాంటి సంబంధాలు కొనసాగించబోమని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన ప్రకటన చేశారు. కాబూల్ ప్రభుత్వం.. భారత్, తెహ్రీక్-ఇ-తాలిబన్ మిగతా 2లో...



## బిసి బంద్ విజయవంతం



- ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
- బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
- బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు



**హైదరాబాద్,,అక్టోబర్18ఆంధ్ర ప్రగతి**
బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. మిగతా 2లో...

## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

- అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
- మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్


2లో.

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

- ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సీఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన


2లో.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ప్రభుత్వంతో చర్చలు సఫలం ..

(మొదటి పేజి తరువాయి)

గత మంగళవారం ప్రారంభమైన చర్చలు అసంపూర్తిగా నిలిచినా, శుక్రవారం మధ్యాహ్నం 3.15 గంటలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సమక్షంలో మళ్లీ ప్రారంభమయ్యాయి. పలు దఫాలుగా సాగిన చర్చల అనంతరం, సీఎం పిలుపు రావడంతో విజయానంద్ వెళ్ళి యాజమాన్యం తరపున అంగీకరించగల డిమాండ్లపై స్పష్టత నిచ్చారు. ఆ తర్వాత జెన్‌కో ఎండీ నాగలక్ష్మి, జేఎండీ ప్రవీణ్‌చంద్ నేతృత్వంలో చర్చలు కొనసాగాయి.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించే అంశంపై యాజమాన్యం అంగీకరించకపోయినా ఇతర పలు డిమాండ్లపై అంగీకారం రావడంతో సమ్మె విరమణకు ఉద్యోగ సంఘాలు ముందుకొచ్చాయి. చర్చలు అర్ధరాత్రి 2 గంటల వరకు జరిగాయి.

యాజమాన్యం అంగీకరించిన ప్రధాన డిమాండ్లు:

- కాంట్రాక్టు ఉద్యోగులకు వైద్య సేవలు, బీమా సదుపాయాల కల్పన
- పదవీవిరమణ సమయంలో ఆర్థిక ప్రయోజనాల అందజేత
- ప్రమాదానికి గురైన ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులు
- 10 సంవత్సరాలు సేవలందించిన వారికి కేడర్ ఆధారంగా వెయిటేజ్ ప్రయోజనాలు
- 2022 పీఆర్సీ ప్రకారం కాంట్రాక్టు సిబ్బందికి పెరిగిన వేతనాల చెల్లింపు
- కిందిస్థాయి ఖాళీలు డిప్లమో హోల్డర్లతో భర్తీ
- గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్లకు జేఎల్ఎం గ్రేడ్%-%2గా పదోన్నతి
- కారుణ్య నియామకాల వయోపరిమితిలో ఒకసారి మాత్రమే సడలింపు

కాగా, ఉద్యోగ సంఘాలు సమ్మె నోటీసులో పేర్కొన్న 29 డిమాండ్లలో మెజారిటీ అంశాలకు యాజమాన్యం అంగీకారం తెలిపింది.

అంగీకరించని ప్రధాన డిమాండ్లు:

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా చేయడం

కాంట్రాక్టు ఉద్యోగులకు ఏజెన్సీ ద్వారా కాకుండా నేరుగా జీతాలు చెల్లించడం

1999%-%2004 మధ్య నియమిత సిబ్బందిని జీపీఎఫ్ పరిధిలోకి తేవడం %-% దీనిపై కమిటీ ఏర్పాటు, తరువాత నిర్ణయంమినిట్స్‌పై వివాదం %-% మార్పుల అనంతరం ఒప్పందం

చర్చల తర్వాత యాజమాన్యం తయారుచేసిన మినిట్స్ డ్రాఫ్ట్‌పై జేఏసీ నేతలు అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన హామీలు రికార్డులో మరోలా పేర్కొన్నారంటూ ఆక్షేపించారు. పలు సార్లు సవరణల అనంతరం తుది ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

# ఏపీ అభివృద్ధి అజెండాగా..
# మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

(మొదటి పేజి తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం, తమ 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్'లో పాల్గొనాల్సిందిగా మంత్రి లోకేశ్ ను ఆహ్వానించింది. ఈ మేరకు ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవలే ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ ప్రధానంగా రెండు కీలక అంశాలపై దృష్టి సారించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు. దీంతోపాటు అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాలను సందర్శించి, అధునాతన విద్యావిధానాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అధ్యయనం చేయనున్నారు. పర్యటనలో భాగంగా లోకేశ్ ఆస్ట్రేలియాలోని పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో సమావేశమవుతారు. స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్, ఇన్నొవేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంతివోంగ్, విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్ వంటి ప్రముఖులతో భేటీ కానున్నారు. అలాగే, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు. వీటితో పాటు యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, గ్రిఫిత్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వంటి ప్రముఖ విద్యాసంస్థలను సందర్శిస్తారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఈ పర్యటనలో దృష్టి సారించనున్నారు. ఏపీలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై అక్కడి ప్రముఖ ఆర్కిటెక్ట్‌లతో చర్చలు జరపడంతో పాటు మెల్‌బోర్న్, విక్టోరియా క్రికెట్ మైదానాలను పరిశీలిస్తారు. ఈ నెల 19న సిడ్నీలో జరిగే తెలుగు ప్రవాసుల సమావేశంలో కూడా ఆయన పాల్గొంటారు. 24వ తేదీ రాత్రికి తన పర్యటన ముగించుకుని, 25న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..

(మొదటి పేజి తరువాయి)

ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం" అని వివరించారు. చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. "ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్



నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయి" అని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి. మన దేశంలోని ప్రతిభావంతులకు ఇక్కడే అవకాశాలు లభించేలా చూడాలి" అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి సంబంధించిన డేటా భౌగోళికంగా దేశ సరిహద్దుల్లోపలే ఉండాలని ఆయన గట్టిగా చెప్పారు. డిజిటల్ క్రెడిట్, వేగవంతమైన మొబైల్ డేటా, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్) వంటివి భారతదేశ డిజిటల్ వృద్ధి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అశ్విని వైష్ణవ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు
# సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా ఉర్సు వేడుకల ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు అందజేశారు. వచ్చే నెల (నవంబర్) 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వారు ముఖ్యమంత్రికి వివరించారు. ఏటా జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పీఠాధిపతి వెంట దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

# సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి
## అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన

హైదరాబాద్,,**అక్టోబర్18ఆంధ్ర ప్రగతి**సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్దతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

# బిసి బంద్ విజయవంతం

(మొదటి పేజి తరువాయి)

ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్

నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్

(మొదటి పేజి తరువాయి)

పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాద సంస్థతో కలిసి తమ దేశంపై కుట్ర పన్నుతోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లందరూ తక్షణమే తమ స్వదేశానికి తిరిగి వెళ్లాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "ఒకప్పుడు మా ఆశ్రయంలో తలదాచుకున్న కాబూల్ పాలకులు, ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చుని మాపై కుట్ర చేస్తున్నారు. ఇకపై శాంతి చర్చలు, విజ్ఞప్తులు ఉండవు. ఉగ్రవాదం ఎక్కడి నుంచి పుట్టుకొచ్చినా, వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. ఇటీవల తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ భారత్‌లో ఆరు రోజుల పాటు పర్యటించిన నేపథ్యంలో పాక్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుక

నెలా రూ. 160 కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతుందని, అయినప్పటికీ ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. "ఉద్యోగులంతా సంతోషంగా దీపావళి జరుపుకోవాలి. ఈ ఉత్సాహంతో రేపటి నుంచి మరింత బాగా పనిచేస్తారని ఆశిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేవలం డీఏ పెంపు మాత్రమే కాకుండా పలు ఇతర అంశాలపై కూడా ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంది. పోలీసు సిబ్బందికి సంబంధించిన ఈఎల్ బకాయిల్లో మొదటి విడతగా రూ. 105 కోట్లను తక్షణమే విడుదల చేస్తామని, మిగిలిన మొత్తాన్ని జనవరిలో చెల్లిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అలాగే, ఆర్టీసీ ఉద్యోగులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న సింగిల్ ప్రమోషన్‌ను దీపావళి కంటే ముందే పూర్తి చేస్తామని ప్రకటించారు.

ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించిన వ్యవస్థలను 60 రోజుల్లో క్రమబద్ధీకరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సీపీఎస్ రద్దు, పీఆర్సీ అమలు వంటి కీలక అంశాలపై త్వరలోనే చర్చించి పరిష్కరిస్తామని, ఈ విషయాల్లో ఎలాంటి దాపరికం లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. సంపద సృష్టిలో రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన సీఎం, ఉద్యోగుల సహకారంతో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాలపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

న్యూఢిల్లీ,,**అక్టోబర్18ఆంధ్ర ప్రగతి**

ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది

దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# పండుగలా ధాన్యం కొనుగోలు

(మొదటి పేజి తరువాయి)

అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోనె సంచులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక విధివిధానాలు విడుదల చేస్తామని తెలిపారు. పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నిర్దేశించారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు. రైతులు సులభంగా వాట్సాప్‌లో HI అని సందేశం పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుంచి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ %ఙ% ఎండీ ఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డీఎంలు, డీఎస్ఓలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## బుద్ధి వికాసానికి ఉపయోగపడేవి సద్గ్రంథాలు.

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.



**ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు అక్టోబర్ 18:** మానవుడికి దేహ వికాసంతో పాటు బుద్ధి వికాసం కూడా ఎంతో అవసరమని, అటువంటి బుద్ధి వికాసాన్ని కలిగించే సద్గ్రంథాలు మనకు మహర్షులు ఎన్నెన్నో అందించారని వాటిని అధ్యయనం చేయడం వల్ల ఋషుల ఋణం కొంతైనా తీర్చుకున్న వారమవుతామని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం, ఉప్పలపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు, ఎ. నాగన్న, ఆలయకమిటీ అధ్యక్షులు అయ్యస్వామి, సేవకులు అయ్యన్న, లలితమ్మతో పాటు స్థానిక భక్తాదులు పాల్గొన్నారు.

## బాల అకాడమీ పాఠశాల నందు

## ఆసక్తికరంగా సాగిన ఊదారంగు ఆక్టివిటీ.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:** బాల అకాడమీ పాఠశాలలో శనివారం రంగులు – ప్రత్యేకతలు కార్యక్రమంలో భాగంగా వంగపండు రంగు ఆక్టివిటీ చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు వంగపండు దుస్తులు ధరించి, వంగపండు రంగు ఆట వస్తువులు తీసుకొని వచ్చారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కరెస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీ లత మాట్లాడుతూ ఇంద్రధనస్సు లోపలి అంచున ఉన్న ఏడవ రంగు వైలెట్ అనగా వంగపండు రంగు. ఈ రంగు ని ఊదారంగు అనికూడా పిలుస్తారు. వైలెట్ అనే మొక్క యొక్క పుష్పం నుండి ఈ పేరు వచ్చింది. ఈ వంగపండు రంగు మాయాజాలన్ని, సమృద్ధి మరియు సంపదను సూచిస్తుంది తెలివిని మరియు నియంత్రణ శక్తిని పెంచే రసాయనాలను ఉత్పత్తి చేసే శక్తి గలది అని వంగపండు రంగు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత చిన్నారులు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## బాల అకాడమీలో కన్నుల పండుగగా సాగిన దీపావళి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:** వెలుగులతోపాటు సంతోషాలను పంచే పండుగ దీపావళి. ఒక దీపం చీకటిని తరిమేస్తుంది.ఒక జ్ఞానం మనసుని మారుస్తుంది.వెలుగును పంచితే చీకటి తొలుగుతుంది.జ్ఞానం పంచితే ప్రపంచం మారుతుంది. దీపావళి పండుగ సందర్భంగా దీపాలతో పూలతో అందమైన రంగవల్లులతో పాఠశాల ప్రాంగణం అంతా అందంగా అలంకరించబడింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మాధవి లత, కరస్పాండెంట్ సర్ ఏం రవీంద్రనాథ్ లక్ష్మీ పూజతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రసంగాలు,గీతాలు, నృత్యాలతో పాల్గొని పండుగ వాతావరణం మరింత అందంగా మార్చారు .ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మేడం మాధవి లత మాట్లాడుతూ దీపావళి చెడుపై మంచి సాధించిన విజయమని, విద్యతోఅన్ని సాధించవచ్చు అని దుర్మార్గుడైన నరకాసురుడిని తల్లి అయిన భూదేవి సత్యభామ రూపంలో వధించిందని చివరికి అధర్మంపై ధర్మమే విజయం సాధిస్తుందని, ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులను ,సంతోషాలను నింపాలని సందేశం ఇచ్చారు. బాల అకాడమీలో 8వ తరగతి చదువుతున్న బి.సత్య వైష్ణవి వెంకటేశ్వర స్వామి వేషధారణతో వచ్చి అష్ట లక్ష్మలతోకోలాటం చేయడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు దీపాలు వెలిగించి టపాసులు కాల్చి దీపావళి సంబరాలు జరుపుకున్నారు.



## నకిలీ సోయా సీడ్స్ విత్తనాలు వల్ల నష్టపోయిన రైతులు ఆదుకోవాలి.



**ఆంధ్ర ప్రగతి వెలుగోడు అక్టోబర్ 18:** వెలుగోడు మండలం గుజరాత్ సీడ్స్ కంపెనీ వారి ఎం.జి 351, సోయాబీన్ విత్తనాలు వల్ల వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామానికి చెందిన,ద్దల మహేష్అనే,, నకిలీ విత్తనాలు వల్ల నష్టపోవడం తెలిసింద, అఖిల భారత్ రైతు కూలీ సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు బి, ఆనంద్, శనివారం పంట పొలం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బి, ఆనంద్ మాట్లాడుతూ.. ఆరుగాలం ఎండనక వాననక కష్టపడి పంటను పండించడం రైతు, ఏటా ఏటా, నకిలీ విత్తనాలు వల్ల నష్టపోతున్న రైతులు ఆదుకోవాలని, అగ్రికల్చర్ అధికారులను కోరుతూ.. చర్యలు తీసుకోవాలని అఖిల భారత్ రైతు కూలీ సంఘం బి ఆనంద్ మాట్లాడుతూ వేల్పనూరు గ్రామానికి చెందిన సుద్దల మహేష్,3, ఎకరాలు భూమిని తీసుకొని వేల్పనూరు గ్రామం కాపురాడస్తుడైన, ఆర్ పరమేష్ రెడ్డి ద్వారా మహా గుజరాత్ స్పీడు కంపెనీ వారి ఎం జి,351, సోయాబీన్ విత్తనాలు కొనడం జరిగింది. ఒక ప్యాకెట్,25, కేజీలు చొప్పున ఉన్న 9 ప్యాకెట్లు కొనడం జరిగింది. పంట వేసిన నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు ఒక కాయ కూడా కాయలేదు,3, ఎకరా భూమి తీసుకుని వేయడం జరిగింది. విత్తనాల ఖర్చు మొత్తం,4, లక్షలు పెట్టుబడి అప్పు తీసుకొచ్చి పెట్టడం జరిగింది వెంటనే అప్పు ఇచ్చిన వారందరూ డబ్బులు ఇమ్మని అడగడం జరిగింది. వెంటనే కుంగిపోయిన రైతు సుద్దల మహేష్ ఆదుకోవాలని గవర్నమెంట్ను అడుగుతూ కుంగిపోతున్న రైతు ఆదుకోకపోతే నేను ఆత్మహత్య చేసుకోవడానికి అయినా వెనకాడనని సుద్దల మహేష్ అనే రైతు తెలియజేయడం జరిగింది. మాయ మాటలు చెప్పి మోసం చేసి ఎటువంటి బిల్లులు రసీదులు లేకుండా ఇచ్చిన ఆర్ పరమేశ్వరుడిని వెంటనే, నంద్యాల జిల్లా కలెక్టర్ ని మరియు అగ్రికల్చర్ అధికారులను కోరుతూ చర్యలు తీసుకోవాలని రైతు ఆవేదం వ్యక్తం చేశాడు, సుద్దల మహేష్ రైతు ఆదుకోవాలని పంట నష్టం ఇప్పించాలని కోరుతూ లేదు అంటే ఆత్మ యొక్క ప్రయత్నిస్తానని సహకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధపడి తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండలం నాయకులు ఎస్ చాంద్ బాషా రైతు కూలీ సంఘం ఇష్టాల సుబ్బయ్య రైతు కూలి సంఘం సూర్యనారాయణ రెడ్డి అఖిల భారత రైతు కూలీ సంఘం బి ఆనంద్ తెలియజేయడం జరిగింది.

## గూగుల్ రాకతో విశాఖలో టెక్ విప్లవం

### -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 18:** ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్ కు శుభపరిణామమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన ద్వారా తెలుపుతూ..ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేశారో నేడు విశాఖపట్నంకు గూగుల్ ను తీసుకువచ్చి నవ్యంధ్రాప్రదేశ్ ముఖచిత్రాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చనున్నారు.

రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా సీఎం చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారనీ, ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించి, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితాలను ఇస్తున్నాయని ఆమె వివరించారు.విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందనీ, దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్ధవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిని 16 నెలలోనే వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరింగిందిని, ఈ 16 నెలల్లో రాష్ట్రానికి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని, గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయని, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివృద్ధికి బాటలు వేసేలా, యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటి సంస్థలను రాష్ట్రానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్నారని, అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతో పాటు వచ్చే విద్య సంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠ్యాన్ని చేర్చనున్నారని, ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకురావడం జరిగిందని, ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడతాయని, హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖపట్నం కు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుందని, రూ.55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆశియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను నిర్మించబోతోందనీ, ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

## వృద్ధురాలు మృతి

### అక్కున చేర్చుకున్న పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ.



**ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు అక్టోబర్ 18:** అనాధ వృద్ధురాలు కోమటి కనకదుర్గ చనిపోగా అంత్యక్రియలు నిర్వహించిన సామాజిక సేవకులు యు వేంకోబులు పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ యు రాము తెలుగుదేశం పార్టీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరికోట శాలేమ్ పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న పూలమాలలు మట్టి వేసి అంత్యక్రియలు నిర్వహించారు.వివరాలలోకి వెళితే విజయవాడకు చెందిన కోమటి కనకదుర్గ వృద్ధురాలు వయస్సు 70 సంవత్సరాలు తను గత మూడు రోజుల క్రితం విజయవాడ నుండి ఎమ్మిగనూరు లో ఉన్నటువంటి దూరపు బంధువుల ఇంటికి చూడటానికి వచ్చింది ఉన్నట్టుండి మోషన్స్ వాంతులు వలనఅస్వస్థతకు గురైంది తను ఇంతకుముందే హార్ట్ లో స్టంట్ వేయించుకోవడంవలన మెడికల్ షాప్ లో రెండు టాబ్లెట్స్ తీసుకుని వేయించి బంధు వరుసయ్యే మనవడు సాగర్ పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు సింగనేటి నరసన్న వేంకోబులు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు డాక్టర్లు చూసి సెలైన్ బాటలు ఆక్సిజన్ అందించారు. డాక్టర్ అడిగిన సమాచారం మేరకు పేషెంట్ యొక్క బంధువులు గాని రక్తసంబంధీకుల వారి వివరాలు అడిగి తెలుసుకుని తనకు కూతురు ఉందని తెలుసుకొని తనకు ఫోన్ చేయగా తను నాకు ఎలాంటి సంబంధం లేదని ఏదేమైనా మీరే చూసుకోండని సమాధానం ఇస్తూ పదేపదే విసిగించవద్దని తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం లేదా వచ్చిన మొబైల్స్ నెంబర్ను బిజీ టోన్ వేయడం చేసినందున డాక్టర్లు, వృద్ధురాలు యొక్క పూర్తి వివరాలను రికార్డ్ చేసుకుని వృధ్ధురాలు కోమటి కనకదుర్గ రాత్రి 11:10గంటల సమయం లో అనారోగ్యంతో కోలుకోలేక తుది శ్వాస విడిచిందని డాక్టర్లు గుర్తించి పోలీస్ స్టేషన్కు సమాచారం అందించారు పోలీసులు తన వివరాలు తెలుసుకునేందుకు కూతురుకు ఫోన్ చేయగా తను నాకు సంబంధం లేదని, సమాధానంతో స్పందించకపోగా కేసు ఎఫ్ ఐ ఆర్ చేసి పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులకు సమాచారం అందించగా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నేడు ఎమ్మిగనూరు గోనెగండ్ల బైపాస్ రోడ్ బీసీ స్మశాన వాటికలో టౌన్ అధ్యక్షులు అబ్రహాము ఉపాధ్యక్షులు వలి కార్యదర్శి సుందర్రాజు తదితరులు పూలమాలలు మట్టి మట్టి వేసి అంత్యక్రియలు పూర్తి చేశారు.

## 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 18:** 'స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనం' అనే లక్ష్యంతో నంద్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నంద్యాల నందమూరి నగర్ 37వ వార్డులో విస్తృతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, 'క్లీన్ ఎయిర్ ఏపీ – గ్రీన్ ఏపీ' నినాదంతో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ, వాయు కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ, పట్టణంలో పచ్చదనాన్ని పెంచడానికి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. 'స్వచ్ఛమైన గాలి ఆరోగ్యానికి వరం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా అందరూ ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించేలా చూడాలన్నారు. అనంతరం, మంత్రి 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, 37వ వార్డు బూత్ ఇన్చార్జిలు నారాయణ, చందు, ఖలీల్, షబ్బీర్, క్లస్టర్ ఇంచార్జ్ గోవింద నాయుడు, కామిని మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ శేషన్న , ఎంఈ గుర్రప్ప, పిడి వెంకట దాసు , కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, డైరెక్టర్ మునియర్ ఖలీల్, షేక్ మున్న , నాగేశ్వరరావు, నంద్యాల జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు నందం బాబురావు, ఖాజా శంకర్, సౌభాగ్య మరియు అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణ అభివృద్ధికి రూ. 75 లక్షల పనులకు

# భూమి పూజ చేసిన మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్.

## నందమూరి నగర్, వైఎస్ఆర్ నగర్, ఆటోనగర్ ప్రాంతాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం.








**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:**
నంద్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అందులో భాగంగా నేడు నందమూరి నగర్, వైఎస్ఆర్ నగర్, ఆటోనగర్ ప్రాంతాలలో మొత్తం రూ. 75 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి. ఫరూక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే దిశగా ఈ అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు మంత్రి ఫరూక్ తెలియజేశారు. ముఖ్యంగా పట్టణంలోని మూడు ముఖ్యమైన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు.
కుందు బ్రిడ్జి నుంచి పెట్రోల్ బంక్ వరకు ప్యాచ్ వర్క్ రూ. 20 లక్షల వ్యయంతో కుందు బ్రిడ్జి నుండి పెట్రోల్ బంక్ వరకు రోడ్డు ప్యాచ్ వర్క్ పనులకు భూమి పూజ జరిగిందని. ఈ ప్యాచ్ వర్క్ పూర్తయితే ఆ మార్గంలో రాకపోకలు సులభతరం అవుతాయన్నారు. వైఎస్ఆర్ నగర్ నివాసితులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు రూ. 15 లక్షల అంచనా వ్యయంతో సిసి (సిమెంట్ కాంక్రీట్) రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. ఈ సిసి రోడ్డు వర్షాకాలంలో ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను తొలగిస్తుందన్నారు. ఆటో నగర్ ప్రాంతంలో రూ. 40 లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ చేశామని, ఈ గ్రావెల్ రోడ్డు ఏర్పాటుతో ఆటోనగర్‌లోని రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు.
మొత్తంగా రూ. 75 లక్షలతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు నందమూరి నగర్, వైఎస్ఆర్ నగర్, ఆటోనగర్ ప్రాంతాల రూపురేఖలను మార్చడంతో పాటు, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని మంత్రి ఫరూక్ తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో 38 వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు, మహేష్, గోవిందు నాయుడు, మరాఠీ సూరి, కామిని మల్లికార్జున, షేక్ మున్న ,నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప, పిడి వెంకట దాస్, కౌన్సిలర్ కందే శ్యామ్ సుందర్ లాల్, నంద్యాల లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు నందం బాబురావు, స్థానిక ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ అధికారులు,టీడీపీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.







# హమాలీలతో నాకు ప్రత్యేక అనుబంధం : బిసి రాజారెడ్డి

## -కీ.శే బిసి గురెడ్డి జ్ఞాపకార్థం హమాలీలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేసిన బిసి రాజారెడ్డి

## - ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు

## -బిసి గురెడ్డి క్రమశిక్షణకు మారుపేరు.: డాక్టర్ విజయ్ కుమార్





**ఆంధ్రప్రగతి అక్టోబర్ 18:**
బనగానపల్లె పట్టణంలోని హమాలీలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. కీ.శే బిసి గురెడ్డి జ్ఞాపకార్థం శనివారం బిసి రాజారెడ్డి హమాలీలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిసి గురెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి రాజారెడ్డి మాట్లాడుతూ ... తన తండ్రి బిసి గురెడ్డి 1993లో మరణించడం జరిగిందని అప్పటి నుండి ఆయన పేరు మీద ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేయాలనే సంకల్పం తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగానే 1994 నుంచి ప్రతి సంవత్సరం పేదలకు, విద్యార్థులకు తదితరులకు దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈఏడాది 70 మంది హమాలీలకు 67 వేల రూపాయలు విలువచేసే దుస్తులను పంపిణీ చేశామన్నారు. 1994 నుంచి నేటివరకు 31 ఏళ్లుగా దుస్తుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. 1986 నుంచి హమాలీలతో నాకు మంచి అనుబంధం ఉందని, వారి కష్టం విలువ తనకు తెలుసన్నారు. అప్పట్లో తనకు సంబంధించిన రాజా అండ్ కో అనే సంస్థలో ఎంతోమంది హమాలీలు పనిచేసేవారని గుర్తు చేసుకున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా హమాలీలు శ్రమిస్తూ ఉంటారని, వారి శ్రమను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను ప్రేమించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లి తండ్రి తర్వాతే గురువు, దైవం అన్నారని, తల్లిదండ్రుల పేరు మీద సేవా కార్యక్రమాలు చేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. జీవితమనే సాగరంలో ఎన్నో తప్పులు, ఒప్పులు చేస్తుంటామని , పిల్లలు ఎన్ని తప్పులు చేసినా వెనుకేసుక రావడం తల్లిదండ్రుల ప్రేమకు నిదర్శనమన్నారు. ప్రజలందరి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ... కీర్తిశేషులు బిసి గురెడ్డి క్రమశిక్షణకు, నిక్కచ్చితనానికి మారుపేరు అన్నారు. గురెడ్డి గారితో తనకు ఎంతో స్నేహ సంబంధాలు ఉండేవని, ఆయన ఎప్పుడూ పేద ప్రజలకు ఏదో సహాయం చేయాలని తపిస్తుండేవారన్నారు . బిసి గురెడ్డి కలలను, ఆశయాలను ఆయన కుమారుడు బిసి రాజారెడ్డి నెరవేరుస్తుండడం అభినందనీయం అన్నారు. తనకు బీసీ కుటుంబంతో 40 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. 32 ఏళ్ల క్రితం బిసి గురెడ్డి మృతి చెందారని అప్పటినుండి నేటి వరకు కూడా బిసి రాజారెడ్డి తండ్రి పేరు మీద ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. బనగానపల్లె పట్టణంలో నీటి కొరతను తీర్చిన ఘనత బిసి రాజారెడ్డికే దక్కుతుందన్నారు. బిసి గురెడ్డి పెద్ద కుమారుడు బిసి బాల తిమ్మారెడ్డి సైతం వారి కుటుంబానికి దిక్సూచిలా ఉంటూ సలహాలు, సూచనలు ఇస్తూ ఉండేవారన్నారు. భవిష్యత్తులో నిరుపేదల కోసం బిసి రాజారెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలు చే%తీ%పట్టాలని డాక్టర్ విజయకుమార్ సూచించారు.
రిటైర్డ్ హెచ్ఎం ఐఎన్ పక్కీరారెడ్డి మాట్లాడుతూ బిసి గురెడ్డి అన్నతో తనకు మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉండేదన్నారు. ఆయన కుమారులు కూడా నన్ను కుటుంబ పెద్దగా భావిస్తూ సలహాలు , సూచనలు తీసుకుంటుంటారన్నారు. తల్లిదండ్రుల పేరుమీద బిసి రాజారెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని , పేదల కోసం మంచి కార్యక్రమాలు చేయాలని నిత్యం ఆలోచిస్తూ ఉంటారన్నారు.

# తక్షణమే సమస్యలు పరిష్కరించాలి.

## - మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 18:**నంద్యాల 38వ వార్డులో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి, వాటి పరిష్కారానికి వేదికగా ఈ ప్రజా దర్బార్ నిర్వహించబడిందన్నారు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివిధ సమస్యలతో వచ్చిన స్థానికుల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించారు. విద్యుత్, పారిశుధ్యం, నీటి సరఫరా వంటి పలు రకాల సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించి, ఆయా శాఖల అధికారులకు తక్షణమే సమస్యలను పరిష్కరించాలని, పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 38 వార్డు టిడిపి తాటికొండ బుగ్గ రాముడు , మరాఠీ సూరి, మహేష్, గోవిందు నాయుడు , కామిని మల్లికార్జున, షేక్ మున్న , నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప, పిడి వెంకట దాస్, కౌన్సిలర్ కందే శ్యామ్ సుందర్ లాల్, నంద్యాల లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు నందం బాబురావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గంట వ్యవధిలో మరిచిపోయిన బ్యాగ్ ను కనిపెట్టి బాధితునికి అప్పగించిన వన్ టౌన్ పోలీసులు

## పోలీసులకు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపిన ఫిర్యాదిదారుడు.

## వన్ టౌన్ పోలీస్ వారిని అభినందించిన ఉన్నతాధికారులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ అక్టోబర్ 18:**
17వ తేదీ శుక్రవారం నాడు సాయంత్రం సుమారు 6.30 గంటల సమయంలో ఫిర్యాది తన కుటుంబ సభ్యులతో కలిసి కోయిలకుంట్ల వెళ్లడానికి నడిగడ్డలో ఆటో ఎక్కి ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద దిగిన తర్వాత, ఆటో వెళ్లిపోయింది. అయితే, ఆ ఆటోలో తన భార్యకు చెందిన హ్యాండ్ బ్యాగ్ మరిచిపోయారు. అందులో దాదాపు 8 తులాల బంగారు నెక్లెస్ మరియు 1 తులం మాటిలు, మొత్తం 9 తులాల బంగారు నగలు ఉన్నట్లు తెలిపారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే, మా ఉన్నతాధికారులకి తెలియజేసి, నేను మరియు మా క్రైమ్ టీమ్ సభ్యులు కలసి బస్ స్టాండ్‌లోని సీసీటీవీ కెమెరాలు అలాగే కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని కెమెరాలు పరిశీలించాము. ఫిర్యాదుదారుడు ప్రయాణించిన ఆటోను గుర్తించి, ఆ ఆటో విశ్వనగర్, నంద్యాల టౌన్ కు చెందిన మాబు హుస్సేన్ కు చెందినదని నిర్ధారించాము. తదనంతరం, ఆ ఆటోలో ఉన్న బంగారు నగల బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని సుమారు సాయంత్రం 8 గంటల సమయంలో ఫిర్యాదుదారుడు రహిమాన్ కు అప్పగించాము. ఈ సంఘటనలో వెంటనే స్పందించి, ఆటోను ట్రేస్ చేయడంలో కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ రమణ, హెడ్ కానిస్టేబుల్ సుబ్బయ్య, అలాగే కానిస్టేబుల్స్ అమీర్ మరియు గురుశేఖర్ లను మా ఉన్నతాధికారులు అభినందించారు. ప్రయాణికులందరికీ పోలీసు శాఖ తరఫున విజ్ఞప్తి ఏమనగా, ఈ మధ్యకాలంలో బస్సుల్లో చోటు చేసుకుంటున్న దొంగతనాల దృష్ట్యా, ప్రయాణ సమయంలో మరియు దిగేటప్పుడు తమ విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఎవరైనా అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానాస్పద సమాచారము లేదా సంఘటనలు గమనించినట్లయితే, వెంటనే పోలీసు శాఖకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

# ఏసీబీ వలలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ.!

## రూ.13 వేల లంచం పుచ్చుకుంటూ అడ్డం బుక్.

## బిల్లు ఫైలు క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్.

## వల పన్ని ఏఈని పట్టుకున్న ఏసీబీ అధికారులు.



**ఆంధ్ర ప్రగతి తుగ్గలి అక్టోబర్ 18:**
దీపావళికి ముందే తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో అవినీతి బాంబులు పేలాయి. వరుసగా ఎక్కడో ఒకచోట ప్రభుత్వ అధికారులు ఏసీబీకి చిక్కుతున్నా అధికారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. పత్తికొండ లోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం లో లంచం తీసుకుంటూ ఓ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రెడ్ హ్యాండెడ్ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. ఆర్డబ్ల్యుసిఏఈ నరేష్ తుగ్గలి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు గా ప చేస్తున్న ఏఈ నరేష్ రూ 13 వేల లంచం పుచ్చుకుంటూ ఏసీ అధికారులకు పట్టుబడ్డాడు. ఎస్సీ కాలనీకి గ్రావెల్ రోడ్ బిల్లుల ఫైల్ క్లియరెన్ కోసం తుగ్గలి గ్రామానికి చెందిన ఎంపిటిసి రాజు ను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ యం బుక్ రికార్డు చేయాలంటే రూ 13 వేలు డబ్బు ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేనని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా డబ్బులు ఇస్తేనే రికార్డు నమోదు చేస్తానని చెప్పాడు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ .రోడ్డు వర్క్ చేసి ఏడాదై గా ఎం బుక్ రికార్డు చేయక న్యాయబద్ధంగా చేయాల్సిన పని అనవసర తత్సరం చేస్తూ వేధించినట్లు తెలుస్తోంది. దీంతో విసిగిపోయిన బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం పక్క ప్లాన్ ప్రకారం ముందుగానే ఎంపీటీసీ రాజుకు ఏసీబీ అధికారులు కరెన్సీ నోట్లకు రసాయనాలు పూసి బాధితుడు చేతికి ఇచ్చారు.ఆ కరెన్సీనోటను తీసుకెళ్లి బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ కు అందజేశారు. వెంటనే ఏసీబీ డీఎస్పీ కృష్ణారెడ్డి బృందం, ఏఈ నరేష్ ఏసీబీ అధికారులకు అడ్డంగా చిక్కాడు.అనంతరం పట్టుబడిన అవినీతి అధికారిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.విషయం స్థానికంగా పెద్ద సంచలనం అయ్యింది.. లంచాలకు రుచి మరిగిన అవినీతి అధికారుల వెన్ను లో వణుకు మొదలయ్యింది.లంచం ఏ ఉద్యోగి డిమాండ్ చేసిన కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డిఎస్పి కృష్ణారెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచ%శీ% డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతామని అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్ లో దీపావళి పండుగ వేడుకలు.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:**
శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్‌లో ముందస్తుగా శనివారం నాడు దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం వేడుకల ప్రధాన అంశం “పర్యావరణ హిత దీపావళి %-% కాలుష్యం లేకుండా పండుగ నిర్వహించుకోవాలని కోరడం జరిగింది.” దీని ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ సుధాకర్ మరియు ఆయన సతీమణి శ్రీమతి రమ్యా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సుధాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, “దీపావళి పండుగ మనలో ఆనందాన్ని నింపడమే కాకుండా, ప్రకృతిని కాపాడే బాధ్యతను కూడా గుర్తు చేస్తుంది” అని విద్యార్థులను ప్రేరేపించారు. విద్యార్థులు దీపావళి యొక్క విశిష్టతను కథలు, నాటికల ద్వారా చెప్పి, శ్లోకాలు పఠించి, నృత్యాలు మరియు కోలాటాలతో అందరినీ అలరించారు. ప్రధాన ఆకర్షణగా విద్యార్థులు స్వయంగా పర్యావరణ హిత దీపాలను తయారు చేసి వాటిపై పాఠశాల పేరును అచ్చుపెట్టడం, అలాగే శుభాకాంక్ష కార్డులు తయారు చేయడం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో రంగోలి పోటీలను నిర్వహించారు. యాజమాన్యం ఏర్పాటు చేసిన దీపావళి థీమ్ సెల్ఫీ బోర్డు అందరి దృష్టిని ఆకర్షించింది ు విద్యార్థులు ఆనందంగా సెల్ఫీలు తీసుకుంటూ పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారు.
ప్రిన్సిపాల్ శ్రీమతి రమ్యారెడ్డి విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, దీపావళి పండుగను ఆనందంగా, సురక్షితంగా మరియు పర్యావరణ హితంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు మిఠాయిలు పంచి, పండుగ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు.

# తైక్వాండోలో క్రీడాకారులు రాణించాలి: రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు అక్టోబర్18ఆంధ్ర ప్రగతి**
ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని ఏ.క్యాంపు సమీపంలోని శిక్షణ కేంద్రంలో త్కైక్వాండో కోచ్ జి.షబ్బీర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు మంత్రి టీజీ భరత్ బెల్ట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాల్లో వేలు, లక్షల్లో కోచింగ్ కోసం డబ్బులు తీసుకుంటారన్నారు. మనకు తక్కువ ఖర్చుకే ఇలాంటి క్రీడల్లో శిక్షణ లభిస్తుందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. క్రీడాకారులు కూడా బెల్ట్ సాధించామని అంతటితో ఆగిపోకుండా మరింత కష్టపడాలన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల కోటాలో కూడా అవకాశాలు దక్కుతాయన్నారు. ప్రతి ఒక్కరికీ జీవితంలో వ్యాయామం ఎంతో అవసరమన్నారు.




పుస్తకాలతోనే కుస్తీ పట్టకుండా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఇక ఇటీవలె ప్రధాని నరేంద్ర మోడీ గారు కర్నూలు పర్యటనకు వచ్చి కర్నూలు పేరును దేశ, ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా చేశారన్నారు. రానున్న రోజుల్లో కర్నూలుకు భారీగా పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. యువతకు ఇక్కడే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ షబ్బీర్, కార్పొరేటర్ కైప పద్మలతా రెడ్డి, నాయకులు చంద్రమోహన్, వినోద్ చౌదరి, శేఖర్, ప్రమోద్, రామకృష్ణ, అనిల్, మల్లికార్జున గౌడ్, వెంకటేష్, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, కార్డియాలజిస్టు ఇందుప్రకాశ్, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కృష్ణ, సీపీఐ నాయకులు రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్దరణ చేస్తాం

## సరైన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకుంటాం

## కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

**పాట్నా,అక్టోబర్18ఆంధ్ర ప్రగతి**
జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు. '1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్ముకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు. మ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని






అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

# స్వచ్ఛతలో ఏపికి గుర్తింపు

## గూగుల్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2లక్షల ఉద్యోగాలు

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళంఅక్టోబర్18ఆంధ్ర ప్రగతి** స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి డేటా సెంటర్‌కు అనుబంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని తెలిపారు. గూగుల్ రావడం చూసి వైసీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారని.. విమర్శిస్తున్నారని మండిపడ్డారు. 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పెట్టుబడి తేలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో కూర్చుని బ్రాండ్ ఏపీ పేరును సర్వనాశనం చేస్తున్నారని ్గ÷ర్ అయ్యారు. వైసీపీ ఎన్ని విమర్శలు చేస్తుంటే అంతగా వారి అవివేకం, అజ్ఞానం ప్రజలకు తెలుస్తాయన్నారు. అన్ని జిల్లాలకు ఐటీ విస్తరించాలని శ్రీకాకుళం జిల్లాలో కూడా క్లస్టర్‌లు గుర్తించామని చెప్పారు. ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలను అన్ని జిల్లాలకు తీసుకొస్తామన్నారు. నవంబర్‌లో సీఐఐ సమ్మిట్‌లో అనేక ఒప్పందాలు జరగనున్నాయని వెల్లడించారు. పలాసలో కార్గో ఎయిర్‌పోర్ట్ వల్ల ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. అందరికీ న్యాయం చేసి ఎయిర్‌పోర్ట్‌ను ముందుకు తీసుకువెళ్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

-----

# సమభావన బిజెపి సిద్దాంతం: మాధవ్



**తిరుపతి,అక్టోబర్18ఆంధ్ర ప్రగతి** బీజేపీ పార్టీకి ఒక మతాన్ని అంటకట్టడం పరికాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. తిరుపతి పట్టణంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనమనేది బీజేపీ నినాదమని స్పష్టం చేశారు. లోకాకళ్యాణార్థనీ.. అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు నిర్వహిస్తామని చెప్పారు. వివక్ష గురవుతున్న సమాజంలో వారి గుర్తింపు, గౌరవాన్ని పెంచుతామని చెప్పారు. క్షురకులు అంటే సమాజంలో చిన్నచూపు ఉందని.. నాయిబ్రాహ్మణులు బలహీనులు కాదు, బలవంతులని తెలియచెప్పడమే బీజేపీ ఉద్దేశ్యమని తెలిపారు సంజీవిని, స్వరం కార్యక్రమాన్ని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. నాయిబ్రాహ్మణులకు నాదస్వరం, ధన్వంతరి ఆయుర్వేదం రెండూ తెలుసు అని వ్యాఖ్యానించారు.

----------

# కల్తీమద్యం సూత్రధారులను వదిలేది లేదు

## మరోమారు ఘాటు హెచ్చరిక చేసిన మంత్రి కొల్లు



**అమరావతి,అక్టోబర్18ఆంధ్ర ప్రగతి** కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెనక్కి పోదని, కఠిన చర్యలు తప్పవని కూడా అన్నారు. మద్య నిషేధం అమలు చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని చెప్పి.. కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైకాపాదని ధ్వజమెత్తారు. పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదన్నారు. రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం అతని అజ్ఞానానికి నిదర్శనమని దుయ్యబట్టారు. డిజిటల్ పేమెంట్లు ఎవరి హయాంలో లేకుండా చేశారో ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఇండెంట్ ప్రకారమే మద్యం సరఫరా చేస్తారనే కనీస జ్ఞానం లేదా?అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు కల్తీ మద్యం అమ్మిందెవరో ప్రజలు గుర్తించే వైకాపాను తరిమికొట్టారని తెలిపారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నం ఘటనల విచారణ పారదర్శకంగా జరుగుతోందని వెల్లడించారు. సిట్ విచారణను కూడా తప్పుదోవ పట్టించేలా వైకాపా సోషల్ మీడియా కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు అంగీకరించాడన్నారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకే కల్తీ మద్యం తయారు చేసినట్లు అంగీకరించాడని వ్యాఖ్యానించారు. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం 2014-19లోనే తీసుకొచ్చామని గుర్తు చేశారు.

------

# జగన్ దుష్ప్రచారాలు తిప్పికొడుతూనే ఉండాలి

## ప్రతి ఒక్కరూ దీనిపై ప్రజల్లో చర్చించాలి

## పార్టీ నేతలకు బాబు హితబోధ




**అమరావతి,అక్టోబర్18ఆంధ్ర ప్రగతి:** జగన్ చేస్తున్న కుట్రలపై ప్రభుత్వంతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పని చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నిరంతరం వారు చేస్తున్నదుష్ప్రచారాలను తిప్పి కొట్టాల్సిందేనని, ప్రజల్లో దోషిగా నిలబెట్టాల్సిందేనని అన్నారు. మంత్రులు మాట్లాడారు కదా.. మాకెందుకులే అనుకొని పార్టీ నేతలు ఉంటే సరిపోదన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తేల్చి చెప్పారు. పార్టీ నేతలు సైతం మీడియా ద్వారా జగన్ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జోగి రమేష్‌ను మద్యం స్కామ్‌లో ఇంకా అరెస్టు చేయలేదనే చర్చ జరుగుతుందని సీనియర్ నేతలు సీఎం వద్ద ప్రస్తావించారు. మద్యం అంశంలో సిట్ విచారణ కొనసాగుతున్నందున.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చంద్రబాబు వారితో అన్నట్టు సమాచారం. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడం పట్ల సీనియర్ నేతలు చంద్రబాబుని అభినందించారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో.. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య తదితర నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. పార్టీ కార్యాలయంలో జరుగుతున్న మార్పులను చంద్రబాబు పరిశీలించారు. కొన్ని సూచనలు చేశారు.

# నేటినుండి భారత్- ఆస్ట్రేలియా వన్డే

## పెర్త్ వేదికగా జరగనున్న తొలి వన్డేరోహిత్, విరాట్ పైనా అందరి దృష్టి

## ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ షురూ.. -తొలి వన్డేకు వర్షం అడ్డంకి!





భారత్, ఆస్ట్రేలియా మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ నేడు ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో శుభ్‌మన్ గిల్ టీమిండియా వన్డే కెప్టెన్‌గా అరంగేట్రం చేయనున్నాడు. టీమిండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా ఈ సిరీస్‌లో భాగం కానున్నారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత రోకో ద్వయం మొదటిసారిగా మైదానంలోకి అడుగు పెడుతున్నారు. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఇప్పుడు శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఆడనున్నారు. గత ఏడెనిమిదేళ్లుగా కోహ్లీ కెప్టెన్సీలో రోహిత్, హిట్ మ్యాన్ కెప్టెన్సీలో కోహ్లీ ఆడారని తెలిసిందే. ఇప్పుడు గిల్ సారథ్యంలో వీరు ఆటనుండటం ప్రత్యేకత. మరోవైపు భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ, కొత్త వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మధ్య స్టేడియంలో జరిగిన సుదీర్ఘ సంభాషణ క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. పెర్త్ వన్డే ప్రారంభానికి ముందు పిచ్‌పై ఇద్దరూ కలిసి మాట్లాడుకోవడం.. అందులో రోహిత్ అన్నయ్యలా సలహాలు ఇస్తుంటే.. శుభ్‌మన్ గిల్ వాటిని శ్రద్ధగా చేతులు కట్టుకుని వినడం కనిపించింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.ఆస్ట్రేలియా పర్యటన కోసం జట్టు ఎంపిక తర్వాత రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి ఆ బాధ్యతలను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించడంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ నిర్ణయం రోహిత్ శర్మను అవమానించడమేనని కొందరు అభిమానులు, మాజీ క్రికెటర్లు విమర్శించారు. అంతే కాకుండా దీని కారణంగా రోహిత్, గిల్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయనే పుకార్లు కూడా వ్యాపించాయి. అయితే పెర్త్ వేదికగా జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తొలి పోరుకు ముందు వారిద్దరి మధ్య జరిగిన ఈ సంభాషణ అటువంటి పుకార్లన్నింటికీ తెరదించింది. తొలి వన్డే కోసం రోహిత్ శర్మ ముందుగా పెర్త్ పిచ్‌ను పరిశీలించడానికి వెళ్లారు. అక్కడ భారత జట్టు పర్ఫార్మెన్స్ అనలిస్ట్ హరి ప్రసాద్ మోహన్‌తో కలిసి పిచ్ స్వభావం గురించి మాట్లాడుకుంటుండగా.. కొత్త వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా అక్కడికి వచ్చారు. రోహిత్ శర్మ హరి ప్రసాద్‌తో హరిప్రసాద్ తో సంభాషణను కొనసాగిస్తూనే.. శుభ్‌మన్ గిల్‌కు కూడా పిచ్ పరిస్థితులు, ఆస్ట్రేలియా వాతావరణంలో ఎలా ఆడాలనే దానిపై కొన్ని ముఖ్యమైన విషయాలను వివరించారు.

ఈ సంభాషణలో ఇద్దరి మధ్య ఎలాంటి విషయాలు చర్చకు వచ్చాయో తెలియకపోయినా.. రోహిత్ శర్మ ఎంతో ప్రేమగా, ఓ సీనియర్ ఆటగాడిలా, మార్గదర్శకుడిలా సలహాలు ఇవ్వడం.. గిల్ వాటిని ఏకాగ్రతతో చేతులు కట్టుకుని శ్రద్ధగా వినడం చూస్తుంటే వారిద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని, బలమైన బంధం ఉందని స్పష్టమైంది. ఆస్ట్రేలియాకు బయలుదేరే ముందు కూడా వీరిద్దరి మధ్య స్నేహపూర్వక వాతావరణం కనపించింది. బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకున్న ఓ వీడియోలో రోహిత్ శర్మ శుభ్‌మన్ గిల్‌ను ఎంతో ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఆ సమయంలో రోహిత్... “అరే హీరో, క్యా హాల్ హై భాయ్?” (అరే హీరో, ఎలా ఉన్నావ్?) అని అడగడం వినిపించింది. ఇది కూడా అభిమానుల హృదయాలను తాకింది.రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌కు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత ఆయన ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. అంతేకాకుండా, ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో, రోహిత్ శర్మ ఇకపై వన్డే ఫార్మాట్‌లో మాత్రమే టీమ్ ఇండియా తరపున ఆటగాడిగా కొనసాగనున్నారు. యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు సీనియర్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి అనుభవజ్ఞుల మద్దతు లభించడం జట్టుకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కాగా పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో ఆస్ట్రేలియా జట్టుకు అద్భుతమైన రికార్డు ఉంది. కంగారూ జట్టు ఈ మైదానంలో ఇప్పటివరకు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ఆస్ట్రేలియా ఇక్కడ ఆడిన మూడు వన్డే మ్యాచ్‌లలోనూ విజయం సాధించింది.భారత జట్టు ఈ మైదానంలో ఇప్పటివరకు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఆడలేదు. భారత్, ఆస్ట్రేలియా కెప్టెన్లు ఈ రికార్డును దృష్టిలో ఉంచుకుని, వర్షం ప్రభావం పడకముందే తమ ప్రణాళికలను అమలు చేయడానికి సిద్ధంగా ఉండాలి. ఏదేమైనా, వర్షం కారణంగా ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ ఉత్సాహం తగ్గే అవకాశం ఉండటంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మ్యాచ్ సమయానికి వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు అక్కడి వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. పెర్త్ వేదికగా జరగనున్న భారత్- ఆసీస్ తొలి వన్డేకు వరుణుడు అడ్డంకిగా మారే ఛాన్స్ ఉంది. మ్యాచ్ సమయానికి వర్షం కురుస్తుందని అంచనాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా వాతావరణ శాఖ నివేదిక ప్రకారం 63 శాతం వర్షం కురిసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా సమయం ప్రకారం ఉదయం 11:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే అదే సమయంలో సమయంలో వర్షం జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది.అయితే ఈ విషయంలో ఫ్యాన్స్?కు ఆనందం కలిగించే వార్త ఏంటంటే, వర్షం వల్ల మ్యాచ్ మొత్తంగా రద్దయ్యే ప్రమాదం లేదట. ప్రారంభం సమయం జల్లులు పడే అవకాశం ఉందట. అంతేకానీ మ్యాచ్ పూర్తిదా రద్దయ్యే ప్రమాదం ఏమీ లేదని తెలుస్తోంది. కాకపోతే స్వల్ప వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభం అవుతుందట. ఇక ఆ తర్వాత ఏ మాత్రం వర్షం కురిసే అవకాశాలు లేవని వాతావరణ శాఖ అభిప్రాయపడుతుంది. పెర్త్ స్టేడియంలోని పిచ్ తరచుగా ఫాస్ట్ బౌలర్లకు స్వర్గధామంగా ఉంటుంది. పేసర్లకు అనుకున్నంత పేస్, బౌన్స్ లభిస్తుంది. దీన్ని ఉపయోగించుకుని బ్యాటర్లను ఇబ్బంది పెట్టాలని చూస్తారు. ముఖ్యంగా మ్యాచ్ ప్రారంభంలో ఇది ఎక్కువగా ఉంటుంది. టాస్ నెగ్గిన జట్టు బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. ఇక్కడ ఇప్పటిదాకా 6 వన్డేలు జరిగాయి. ఇందులో అత్యధికంగా ఐదుసార్లు ఛేజింగ్ చేసిన జట్టే నెగ్గింది. ఒకసారి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ గెలిచింది. ఫస్ట్ ఇన్నింగ్స్ సగటుకు స్కోర్ 172 పరుగులు కాగా, రెండో ఇన్నింగ్స్? యావరేజ్ 171 రన్స్. ఇక్కడ 259 పరుగులు అత్యధిక టాప్ స్కోర్.

**జట్లు అంచనా:**

టీమ్ఇండియా జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీశ్ కుమార్, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్

ఆస్ట్రేలియా జట్టు : మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కోనోలీ, బెన్ ద్వార్షుష్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమాన్, మార్నస్ లాబుషేన్, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్

# క్రికెట్ ప్రపంచంలో చీకటి రోజు

## పాకిస్తాన్‌పై రషీద్ ఖాన్ నిప్పులు!





పాకిస్తాన్ సైన్యం ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో జరిపిన అమానుష వైమానిక దాడుల్లో ముగ్గురు యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడంతో ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ ప్రపంచం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనపై ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ కెప్టెన్ రషీద్ ఖాన్ తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ చర్యను పూర్తిగా అనైతికంగా, అమానుషంగా ఆయన అభివర్ణించారు.పాకిస్తాన్ సరిహద్దు వెంబడి జరిగిన వైమానిక దాడుల్లో పౌరులు, ముఖ్యంగా ముగ్గురు యువ క్రికెటర్లు మరణించిన నేపథ్యంలో ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ.. వచ్చే నెలలో పాకిస్తాన్, శ్రీలంకతో కలిసి జరగాల్సిన ట్రై-సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. ఈ ఘటన నేపథ్యంలో నవంబర్ 5 నుంచి 29 వరకు లాహోర్, రావల్పిండిలలో జరగాల్సిన ఈ ట్రై-సిరీస్ ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు నిర్ణయంతో అనిశ్చితిలో పడింది. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ఈ దాడిని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన పిరికిపంద దాడిగా తీవ్రంగా ఖండించింది.ఈ దారుణం ఆఫ్ఘనిస్తాన్‌లోని పక్టికా ప్రావిన్స్‌లోని పౌర నివాసాలపై జరిగిన దాడుల్లో చోటుచేసుకుంది. మరణించిన ఆ ముగ్గురు యువ ఆటగాళ్లను కబీర్, సిబ్గతుల్లా, హారూన్‌గా గుర్తించారు. ఈ యువ క్రికెటర్లు పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలోని తూర్పు పక్టికా ప్రావిన్స్, ఉరుగున్ నుంచి షార్నా వరకు ఒక ఫ్రెండ్లీ మ్యాచ్‌లో పాల్గొని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో, ఉరుగున్‌లో జరుగుతున్న ఓ సభను పాకిస్తాన్ సైన్యం లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడిలో ఆ ముగ్గురు క్రికెటర్లతో పాటు మరో 5గురు పౌరులు కూడా మరణించారు. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు దీనిని ఆఫ్ఘన్ క్రీడా సమాజానికి దాని ఆటగాళ్లకు, క్రికెట్ కుటుంబానికి తీరని నష్టంగా పేర్కొంది.48 గంటల కాల్పుల విరమణ తర్వాత మళ్లీ ప్రారంభమైన ఈ పోరాటం.. రెండు వైపులా చాలా మంది ప్రాణాలు కోల్పోవడానికి కారణమైంది. పాకిస్తాన్ వైమానిక దాడుల్లో పక్టికా ప్రావిన్స్‌లోని అర్జున్, బర్మల్ జిల్లాలోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంది. సంక్షోభాన్ని తగ్గించడానికి రెండు దేశాల ప్రతినిధులు దోహాలో చర్చలు జరుపుతున్నప్పటికీ.. శుక్రవారం అర్థరాత్రి జరిగిన ఈ దాడులు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని తాలిబాన్ తీవ్రంగా ఆరోపించింది.ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ సోషల్ మీడియా ద్వారా తన తీవ్ర దుఃఖాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన ప్రకటనలో పౌరులు, మహిళలు, పిల్లలు, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కంటున్న యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. “పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా అనైతికం, అమానుషం. ఈ అన్యాయమైన, చట్టవిరుద్ధమైన చర్యలు మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించాయి. వీటిని విస్మరించకూడదు.” అని రషీద్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ దాడులను తీవ్రంగా విమర్శించిన రషీద్ ఖాన్.. ఈ మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనలను అంతర్జాతీయ వేదికపై లేవనెత్తాలని డిమాండ్ చేశారు. అమాయక ప్రాణాలు కోల్పోవడానికి కారణమైనందుకు, రాబోయే మ్యాచ్‌ల నుండి వైదొలగాలని ఆఫ్ఘన్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని తాను పూర్తిగా స్వాగతిస్తున్నట్లు రషీద్ ఖాన్ సమర్థించారు. “ఈ కష్ట సమయంలో నేను నా ప్రజలకు అండగా ఉంటాను. మా జాతీయ గౌరవం ముందు ఉండాలి” అని ఆయన ప్రకటించారు. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని కెప్టెన్ రషీద్ ఖాన్ సమర్థించడంతో, అంతర్జాతీయ క్రికెట్ వేదికపై పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ సంబంధాలు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది.



# మహ్మద్ షమీ డేంజరస్ బౌలింగ్

## రంజీ ట్రోఫీలో అద్భుతంగా 7వికెట్లతో రాణింపు

భారత క్రికెట్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ, అతని ఫిట్‌నెస్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అతను గత ఏడు నెలలుగా టీం ఇండియా తరపున ఆడలేదు. అతని పేలవమైన ఫిట్‌నెస్ దీనికి కారణమని బీసీసీఐ పేర్కొంది. అయినప్పటికీ, షమీ తన ఫిట్‌నెస్‌ను కొనసాగిస్తున్నాడు. అదే సమయంలో, అతను 2025-26 రంజీ ట్రోఫీలో మొదటి రౌండ్‌లో బెంగాల్ తరపున ఆడాడు. తన డేంజరస్ బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు.2025-26 రంజీ ట్రోఫీ తొలి రౌండ్‌లో, మహమ్మద్ షమీ ఉత్తరాఖండ్‌తో ఆడాడు. అతను రెండు ఇన్నింగ్స్‌లలోనూ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో, షమీ 14.5 ఓవర్లు బౌలింగ్ చేసి 37 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. విశేషమేమిటంటే, అతను ఈ మూడు వికెట్లను కేవలం నాలుగు బంతుల్లోనే తీసుకున్నాడు. అతను తన 15వ ఓవర్ రెండవ బంతికి తన మొదటి వికెట్‌ను పొందాడు. ఫిల్ దాని తర్వాత మూడవ, ఐదవ బంతుల్లో మరో వికెట్‌ను తీసుకున్నాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో కూడా మహమ్మద్ షమీ విధ్వంసం సృష్టించాడు. అతను 24.4 ఓవర్లు బౌలింగ్ చేసి, 38 పరుగులు ఇచ్చి, నలుగురు బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేశాడు. అంటే మహమ్మద్ షమీ ఈ మ్యాచ్‌లో మొత్తం ఏడు వికెట్లు పడగొట్టాడు. దాదాపు 40 ఓవర్లు బౌలింగ్ చేయడం ద్వారా అతను తన ఫిట్‌నెస్‌ను కూడా పరీక్షించుకున్నాడు. ఈ ఫీట్ చాలా చర్చకు దారితీసింది. ఈ మ్యాచ్‌లో తన జట్టు తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ కూడా అతను. రాబోయే మ్యాచ్‌లలో షమీ తన ఫిట్‌నెస్, ఫామ్‌ను కొనసాగిస్తే, అతను టీమ్ ఇండియాకు తిరిగి వస్తాడని భావిస్తున్నారు.



# దేశీయ క్రికెట్‌లో రింకూ సత్తా

## ఆంధ్ర జట్టుపై అజేయంగా 165 పరుగులు

త్వరలో జరగబోయే కీలకమైన టీ20 సిరీస్‌కు ముందు టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ రింకూ సింగ్ దేశీయ క్రికెట్‌లో తన సత్తాను చాటాడు. కాన్పూర్‌లో జరిగిన రంజీ ట్రోఫీ ప్రారంభ మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ తరపున ఆడిన రింకూ.. ఆంధ్ర జట్టుపై అసాధారణమైన పోరాట పటిమతో అజేయంగా 165 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ మెగా ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. ఇది కేవలం యూపీ జట్టును కష్టాల నుంచి గట్టెక్కించడమే కాకుండా అక్టోబర్ 29 నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియా టీ20 సిరీస్‌కు ముందు రింకూ అద్భుతమైన ఫామ్‌ను భారత క్రికెట్ మేనేజ్‌మెంట్‌కు స్పష్టంగా చాటి చెబుతోంది.మొదట బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్టు 470 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీనికి బదులివ్వడంలో యూపీకి దారుణమైన ప్రారంభం లభించింది. ఒకానొక దశలో యూపీ జట్టు కేవలం 178 పరుగులకే ఐదు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఇలాంటి అత్యంత క్లిష్టమైన సమయంలో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రింకూ సింగ్ ఓపికతో, పట్టుదలతో క్రీజులో నిలబడ్డాడు. రింకూ సింగ్ దాదాపు 260కి పైగా బంతులు ఎదుర్కొని ఆంధ్ర బౌలర్ల వ్యూహాలను చిత్తు చేశాడు. రింకూ ఈ ఇన్నింగ్స్ కేవలం భారీ షాట్లకే పరిమితం కాకుండా, వికెట్‌ను కాపాడుకోవడానికి, జట్టును పతనం నుంచి నిలబెట్టడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది.రింకూ సింగ్‌కు మరో యువ ఆటగాడు విప్రజ్ నిగమ్ (42 పరుగులు) నుంచి అద్భుతమైన సహకారం లభించింది. వీరిద్దరూ కలిసి ఏడో వికెట్ కోసం 122 పరుగుల అత్యంత ముఖ్యమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# బాలీవుడ్ సీక్వెల్ సినిమాకు తెలుగోడు



తెలుగు దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య వైవిధ్యభరిత కథలతో టాలీవుడ్ లో పలు సినిమాలు తెరకెక్కించారు. వాటి ఫలితం అటుంచితే ఒక్కో సినిమాలో ఒక్కో వేరియషన్ చూపించారు శ్రీరామ్ ఆదిత్య. అలాంటి డైరెక్టర్ పేరు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా నిలిచింది. ఇందుకు కారణం ఆయన బాలీవుడ్ హీరోతో సినిమా చేస్తున్నారనే ప్రచారం జోరందుకోవడమే! ఇంతకీ ఆ హీరో ఎవరు? అది ఏ సినిమా అంటే? బాలీవుడ్ స్టార్ నటుడు సన్నీ డియోల్ ఈ ఏడాది జాట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమాను తెలుగు స్టార్ డైరెక్టర్ గోపిచంద్ మలినేని తెరకెక్కించారు. ఇందులో మాస్ మసాలా, యాక్షన్ డ్రామా, లార్జర్ దెన్ లైఫ్ ఎనర్జీతో సన్నీ అభిమానులకు కన్నుల పండువగా నిలిచింది. హిందీలోనే కాకుండా తెలుగులోనూ మంచి రెస్పాన్స్ అందుకుంది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రానుందని తెలుస్తోంది. అయితే ఈ సీక్వెల్ ను తొలి పార్ట్ తెరకెక్కించిన గోపి కాకుండా దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య టేకాఫ్ చేసుకున్నారని ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం గోపి, నందమూరి బాలకృష్ణతో ఓ సినిమా చేయాలని డిసైడ్ అయ్యారు. ఈ ప్రాజెక్ట్ మొన్న దసరా పండగకే అధికారికంగా ప్రారంభం కావాల్సి ఉంది. కానీ ఎందుకో డిలే అయ్యింది. త్వరలోనే ఇది పట్టాలెక్కనున్నట్లు సమాచారం. అందుకే గోపి జాట్ సీక్వెల్ నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్ట్ ను ఆదిత్య అందుకున్నారని తెలిసింది. భలే మంచి రోజు, శమంతకమణి, దేవదాస్, మనమే వంటి చిత్రాలతో టాలీవుడ్ లో తనదైన ముద్ర వేశారు శ్రీరామ్ ఆదిత్య. కానీ ఇవన్నీ ఫ్యామిలీ ఎంటర్టైనర్లే. పెద్దగా యాక్షన్ తో సంబంధం లేనివే. ఆయన ఇంతకముందు ఇలాంటి మాస్ ఎలిమెంట్స్, యాక్షన్ చిత్రాలను తెరకెక్కించలేదు. ఇదే ఈ సీక్వెల్‌లో ఆసక్తికరమైన అంశంగా మారింది. ఆదిత్య ఈ సీక్వెల్ ను మాస్ యాక్షన్ ఫార్ములాకే కట్టుబడి తనకు అలవాటు లేని జానర్ లో కొత్తగా ట్రై చేస్తారా? లేదా పాత ఫార్ములాతో కంటిన్యూ చేస్తారా అనేది ఆసక్తిగా మారింది.సన్నీ డియోల్ ట్రేడ్ మార్క్ పంచ్ లతో కూడిన ఈ సినిమా ఎలా ఉంటుందనే ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది. ఈ జాట్ 2 గురించి సోషల్ మీడియాలో మీమ్స్ ఇప్పుడే ప్రారంభం అయ్యాయి. ఆదిత్య ఈ యాక్షన్ సినిమాను మరింత ఇంపాక్ట్ గా చూపిస్తారా? లేగా తనకు అలవాటైన ఎమోషనల్ సన్నివేశాలతో ప్రేక్షకులను భావోద్వేగానికి గురి చేస్తారా? అనేది చూడాలి. అయితే దీనిపై ఇప్పటికైతే ఎలాంటి అధికారిక సమాచారం లేదు. త్వరలోనే దీనిపై మేకర్స్ ఓ క్లారిటీ ఇచ్చే ఛాన్స్ ఉంది.

# నా శరీరానికి 119 కుట్లు పడ్డాయి...

## షాకింగ్ నిజం చెప్పిన హీరో విశాల్!



యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు విశాల్, తన ఆరోగ్యం గురించి ఒక షాకింగ్ నిజాన్ని బయటపెట్టారు. సినిమాల్లో డూప్ సహాయం లేకుండా స్వయంగా స్టంట్లు చేసే ఆయన, ఈ క్రమంలో తన శరీరానికి ఏకంగా 119 కుట్లు పడ్డాయని వెల్లడించారు. ఈ విషయం తెలిసి ఆయన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.వివరాల్లోకి వెళితే... విశాల్ త్వరలో 'యువర్స్ ఫ్రాంక్లీ విశాల్' పేరుతో ఒక పాడ్‌కాస్ట్ ప్రారంభించబోతున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను ఇటీవల విడుదల చేశారు. ఈ ప్రోమోలో ఆయన మాట్లాడుతూ... "ఇప్పటి వరకు నేను సినిమాల్లో డూప్‌ను చూడలేదు. నా శరీరంలో నూట పంతొమ్మిది కుట్లు ఉన్నాయి" అని తెలిపారు. సినిమాల పట్ల, ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల పట్ల ఆయనకున్న అంకితభావానికి ఈ మాటలే నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉండగా, విశాల్ ఇటీవలే చిత్ర పరిశ్రమలో 21 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. 2004 సెప్టెంబర్ 10న విడుదలైన 'చెల్లమే' చిత్రంతో ఆయన నటుడిగా అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. తన ఎదుగుదలకు కారణమైన తల్లిదండ్రులు, గురువు యాక్షన్ కింగ్ అర్జున్, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, మీడియా మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అభిమానుల ప్రేమ, ప్రోత్సాహమే తనను నడిపిస్తున్న బలమని విశాల్ పేర్కొన్నారు.వ్యక్తిగత జీవితానికి సంబంధించి, విశాల్ త్వరలోనే నటి సాయి ధన్షికను వివాహం చేసుకోబోతున్నారు. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా కొత్త ప్రయాణాలు ప్రారంభిస్తున్న విశాల్, తన పాడ్‌కాస్ట్ ద్వారా మరెన్నో ఆసక్తికర విషయాలు పంచుకుంటారని అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# దీపాల వెలుగుల్లో రకుల్,,

ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పొడుగు కాళ్ళ సుందరి పంజాబీ బ్యూటీ అయినటువంటి రకుల్ ప్రీత్ సింగ్ కి పేరు ఉండేది. ఈ హీరోయిన్ తెలుగులో సందీప్ కిషన్ సరసన నటించిన వెంకటాద్రి ఎక్స్ప్రెస్ హిట్ కొట్టడంతో ఆ తర్వాత ఈమెకు తిరుగేలేకుండా పోయింది. ఒక్క హిట్ తో రకుల్ ప్రీత్ సింగ్ దశ మొత్తం తిరిగిపోయింది. అలా వరుసగా మహేష్ బాబు, రామ్ చరణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ ఇలా వరుస పెట్టి స్టార్ హీరోల సరసన జత కట్టింది. అంతేకాదు స్టార్ హీరోలతో చేసి సౌత్ లో టాప్ హీరోయిన్లలో ఒకరిగా పేరు తెచ్చుకుంది. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మకి ఈ మధ్యకాలంలో అవకాశాలు ఎక్కువగా రావడం లేదు. కొన్ని సినిమాలు చేసినా కూడా అవి ఏవి హిట్ కాకపోవడంతో కాస్త వెనకబడిపోయింది అని చెప్పుకోవచ్చు. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన ఫోటోల ద్వారా ట్రెండింగ్ లోకి వచ్చింది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ మిరమిట్లు గొలుపే వెలుగుల కాంతిలో ఓ తారాజువ్వలా వెలిగిపోతోంది. దివాళి పండగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఎంతోమంది హీరోయిన్లు ట్రెడిషనల్ డ్రెస్సుల్లో ఫోటోలకు ఫోజులిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఫ్యాషన్ కి అనుగుణంగా ఉండే లేటెస్ట్ డ్రెస్ ధరించి ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేయడమే ఫీలింగ్ లైక్ ఏ పటాకా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ కి సంబంధించిన ఈ తారాజువ్వలాంటి ఫోటోలు సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్ లోకి వచ్చేసాయి. చుట్టూ లైటింగ్ తో రకుల్ ప్రీత్ సింగ్ అందాలు అద్భుతంగా మెరుస్తున్నాయి. ముఖ్యంగా రకుల్ ప్రీత్ సింగ్ మెడలో వేసుకున్న డైమండ్ హారం ఈమె అందాన్ని మరింత హైలెట్ చేసింది. చేతులకు బ్యాంగిల్స్, రింగ్స్ ధరించడమే కాకుండా చేతిలో డ్రెస్ కి మ్యాచింగ్ లో ఉండే చిన్న హ్యాండ్ బ్యాగ్ తో లుక్ ని కంప్లీట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోస్ చూసిన చాలా మంది నెటిజన్లు దీపావళి పండగ మొత్తం రకుల్ ప్రీత్ సింగ్ చుట్టే ఉంది అంటూ కామెంట్స్ పెడుతున్నారు. రకుల్ ప్రీత్ సింగ్ పర్సనల్ ప్రొఫెషనల్ కెరియర్ విషయానికి వస్తే.. ఈ ముద్దుగుమ్మ గత ఏడాది బాలీవుడ్ నిర్మాత అయినటువంటి జాకీ భగ్నానీని పెళ్లి చేసుకొని ప్రస్తుతం పూర్తిగా ముంబైకే పరిమితం అయిపోయింది. అలాగే సౌత్ లో కూడా అంతగా ఆఫర్స్ రాకపోవడంతో రకుల్ అక్కడే సెటిల్ అయినట్టు తెలుస్తోంది.



# బన్నీ కంటే ముందు చరణ్ తోనే..

మైత్రీ మూవీ మేకర్స్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఒకవైపు పాన్ ఇండియా అంటూ పెద్ద సినిమాలను లైన్ లో పెడుతూనే మరోవైపు మీడియం రేంజ్ అలాగే చిన్న సినిమాలతో కూడా సక్సెస్ కొడుతున్నారు. ఇక వాళ్లు నిర్మించిన లేటెస్ట్ చిత్రం 'డ్యూడ్' బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌తో దూసుకుపోతోంది. ఈ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో, నిర్మాత నవీన్ యెర్నేని ఒక బిగ్ అప్‌డేట్‌ను వదిలారు. అది 'డ్యూడ్' గురించి కాదు, టాలీవుడ్ మొత్తం ఎదురుచూస్తున్న ఒక క్రేజీయెస్ట్ కాంబినేషన్ గురించి. ఈ ఒక్క క్లారిటీతో, సోషల్ మీడియా మొత్తం షేక్ అవుతోంది.?గత కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో, ఫ్యాన్స్‌లో ఒకే ఒక్క ప్రశ్న చక్కర్లు కొడుతోంది. "పుష్ప 2' తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ నెక్ట్స్ ప్రాజెక్ట్ ఏంటి?" చాలామంది సహజంగానే అది బన్నీ 'పుష్ప 3' అయి ఉంటుందని ఫిక్స్ అయిపోయారు. ఆ యూనివర్స్‌ను ఆయన అంత త్వరగా వదలరని బలంగా నమ్మారు. ఈ గ్యాప్‌లో రకరకాల రూమర్లు కూడా వినిపించాయి.?అయితే, ఈ కన్ఫ్యూజన్‌కు, రూమర్లకు 'డ్యూడ్' సక్సెస్ మీట్ వేదికగా ఫుల్‌స్టాప్ పెట్టారు నిర్మాత నవీన్ యెర్నేని. "సుకుమార్ గారి తదుపరి చిత్రం 'పుష్ప 3' కాదు, అది రామ్ చరణ్‌తోనే ఉంటుంది" అని కుండబద్దలు కొట్టారు. ఈ ప్రకటనతో మెగా ఫ్యాన్స్‌లో ఒక్కసారిగా అనుమానాలు బ్లాస్ట్ అయ్యాయి. 'పుష్ప 3' కచ్చితంగా ఉంటుందని, కానీ చరణ్ సినిమా తర్వాతేనని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందనే దానిపై కూడా నవీన్ పూర్తి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' సినిమా చేస్తున్నాడు. "ఆ సినిమా షూటింగ్ పూర్తయ్యాక, వచ్చే ఏడాది (2026) ఏప్రిల్ లేదా మే నెలలో రామ్ చరణ్, సుకుమార్ ప్రాజెక్ట్ షూటింగ్ మొదలవుతుంది" అని నవీన్ తెలిపారు. దీంతో, ఈ సినిమాపై ఒక అధికారిక టైమ్‌లైన్ కూడా వచ్చేసింది.?రామ్ చరణ్ సుకుమార్ కాంబో అనగానే అందరికీ 'రంగస్థలం' గుర్తొస్తుంది. చరణ్ కెరీర్‌లోనే ఒక ల్యాండ్‌మార్క్‌గా, నటుడిగా అతన్ని మరో మెట్టు ఎక్కించిన ఆ కల్ట్ క్లాసిక్ తర్వాత, మళ్ళీ ఈ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయడానికి ఇద్దరూ సిద్ధమవుతున్నారు. ?మొత్తం మీద, ఈ ఒక్క ప్రకటనతో సుకుమార్ నెక్ట్స్ ప్రాజెక్ట్‌పై ఉన్న సస్పెన్స్‌కు తెరపడింది. 'పుష్ప 3' కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు కాస్త వెయిటింగ్ తప్పకపోయినా, అంతకుమించిన పవర్ ప్యాక్డ్ ప్రాజెక్ట్ రాబోతోందనే ఆనందం ఇప్పుడు అందరిలోనూ కనిపిస్తోంది.

# రెబల్ మాస్ ప్లానింగ్..



రెబల్ స్టార్ ప్రభాస్ నెక్ట్స్ రాజా సాబ్ రాబోతుంది. నెక్ట్స్ సంక్రాంతికి ఆ సినిమా రిలీజ్ అన్నారు కానీ ఇప్పుడు మళ్లీ సినిమా సమ్మర్ అన్న టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే నెక్ట్స్ ప్రభాస్ చేయబోతున్న సినిమాల గురించి ఫ్యాన్స్ కి ఒక క్రేజీ అప్డేట్ వచ్చింది. దాదాపు ఈ లైనప్ అంతా కూడా కన్ ఫర్మ్ అన్నట్టే చెప్పొచ్చు. రాజా సాబ్ తన పోర్షన్ పూర్తి చేసిన ప్రభాస్ ఫౌజీని కూడా త్వరలో ఫినిష్ చేయాలని చూస్తున్నాడు. ఆ సినిమా తో పాటు నవంబర్ నుంచి సందీప్ వంగాతో స్పిరిట్ లైన్ లోకి వస్తుంది. సందీప్ సినిమా మొదలవ్వడమే ఆలస్యం పూర్తయ్యే వరకు ప్రభాస్ ఇచ్చిన డేట్స్ ని బట్టి పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వెళ్లాలని ఫిక్స్ అయ్యాడు సందీప్ వంగ. హను రాఘవపూడితో ఫౌజీ ప్రీక్వెల్.. ఇక నెక్ట్స్ ప్రభాస్ కల్కి 2, సలార్ 2 చేయాల్సి ఉంది. ఈ రెండు సినిమాలకు నెక్ట్స్ ఇయర్ ఒక దానికి 2027 మరో సినిమాకు ఫిక్స్ అని టాక్. ఇక ఫౌజీ సినిమాతో పాటే హను రాఘవపూడితో ఫౌజీ ప్రీక్వెల్ గా ఒక సినిమా ఉంటుందని టాక్. ఆ సినిమా చేయాలని ప్రభాస్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉన్నాడట. సో 2028లో అది ఉండే ఛాన్స్ కనిపిస్తుంది. ఇక ప్రశాంత్ వర్మతో ప్రభాస్ సినిమా ఒకటి డిస్కషన్ లో ఉంది. అది కూడా 2028 లోనే ఉండే అవకాశం ఉంది.ఇక రాజా సాబ్ ఫ్రాంచైజీగా మరో సినిమా ఉంటుందని మేకర్స్ చెప్పారు. సో మారుతితో ప్రభాస్ రాజా సాబ్ రిజల్ట్ ని బట్టి మరో సినిమా ఉండే అవకాశం ఉంది. సో ఇలా కల్కి 2, సలార్ 2, ఫౌజీ ప్రీక్వెల్, ప్రశాంత్ వర్మ సినిమా, రాజా సాబ్ 2 తో పాటు స్పిరిట్ తో కలుపుకుని దాదాపు ఆరేడు ప్రాజెక్ట్ లతో ప్రభాస్ ఐదేళ్ల పాటు బిజీ బిజీగా ఉన్నాడు. ప్రభాస్ రేంజ్ ఏంటో పాన్ ఇండియా లెవెల్ లో.. పాన్ ఇండియా సినిమాలతో ప్రభాస్ నేషనల్ లెవెల్ ఆడియన్స్ ని అలరిస్తున్నాడు. కల్కి తర్వాత ప్రభాస్ నుంచి వస్తున్న రాజా సాబ్ పై కూడా అంచనాలు భారీగా ఉన్నాయి. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ థ్రిల్లర్ మూవీ ట్రైలర్ తోనే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఇక సినిమాతో ప్రభాస్ రేంజ్ ఏంటో పాన్ ఇండియా లెవెల్ లో మరోసారి ప్రూవ్ అవుతుందని అంటున్నారు. ప్రభాస్ చేస్తున్న ఈ ఏడు సినిమాల్లో 3 సినిమాలు హొంబలే ప్రొడక్షన్ లో ఉండే ఛాన్స్ ఉంది. ప్రభాస్ తో ఆ బ్యానర్ 3 సినిమాలు అగ్రిమెంట్ చేసుకున్నారు. రానున్న ఐదేళ్లలో కనీసం రెండు సినిమాలైనా హొంబలే తో ప్రభాస్ చేస్తాడు. అందులోనే సలార్ 2 కూడా ఉందని తెలుస్తుంది.

# రామ్ గోపాల్ వర్మపై రాజమండ్రిలో కేసు



వివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచే ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు గాను ఆయనతో పాటు సదరు కార్యక్రమ యాంకర్‌పై కూడా రాజమండ్రిలో కేసు నమోదైంది. హిందూ ఇతిహాసాలు, దేవతలు, భారత సైన్యంతో పాటు ఆంధ్రులను కించపరిచేలా వర్మ మాట్లాడారని ఆరోపిస్తూ ఈ ఫిర్యాదు దాఖలైంది.వివరాల్లోకి వెళితే, రాజమండ్రికి చెందిన న్యాయవాది, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్.. రాజమండ్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా యాంకర్ కూడా ఉద్దేశపూర్వకంగానే వర్మను వివాదాస్పద ప్రశ్నలు అడిగి ప్రోత్సహించారని ఆరోపించారు. వర్మ చేస్తున్న ఇలాంటి పనుల వెనుక విదేశీ టెర్రరిస్టుల హస్తం ఉండవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు